నీలాచలము, బాలాంత్రపు

కమలాకాంతుఁడు

నిడదవోలు, 1914

Record no. 191

Nīlācalamu, Bālāntrapu

Kamalākāntum̐ḍu

Niḍadavōlu, 1914

Record no. 191

Bibliographic Record Target

నీలాచలము, బాలాంత్రపు.

కమలాకాంతుఁడు / బాలాంత్రపు నీలాచలము.- 2. కూర్పు.- నిడదవోలు : ఆంధ్రప్రచారణీముద్రాక్షరశాల, 1914.

(1), 36 p. ;17 cm.

Record no. 191

Nīlācalamu, Bālāntrapu.

Kamalākāntum̐ḍu / Bālāntrapu Nīlācalamu.- 2. kūrpu.- Niḍadavōlu : Āṃdhrapracāraṇīmudrākṣaraśāla, 1914.

(1), 36 p. ;17 cm.

Record no. 191

ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము.

అనుబంధగ్రంథమాల. 9.

కమలాకాంతుఁడు.

ఇది

బాలాంత్రపు నీలాచలముగారిచే

ఆంధ్రీకరింపఁబడినది.

రెండవకూర్పు.

ఆంధ్రప్రచారిణీముద్రాక్షరశాలలో

ముద్రింపఁబడినది.

నిడదవోలు.

౧౯౧౪

విజ్ఞాపనము.

ఇది శ్రీ బంకించంద్రచటోపాధ్యాయులవారిచే నూతనమార్గమున వ్రాయఁబడినగ్రంథము. కమలాకాంతునిదప్తరము” అని పేరుపెట్టి యనేకవిషయము లిందు వ్రాసియున్నారు. ప్రస్తుతమున కమలాకాంతుఁడు న్యాయస్థానమున నిచ్చిన సాక్ష్యమునుగూర్చి వ్రాసిన భాగమును మాత్రము శ్రీ బి. వేంకటాచార్యులుగారి కన్నడగ్రంథము ననుసరించి యాంధ్రీకరించి యిచ్చుచున్నాఁడను. ఈమాదిరి హాస్యరసప్రబంధములు వ్రాయుటలోఁగూడ శ్రీబంకించంద్రుఁ డద్వితీయప్రజ్ఞాసంపన్నుఁడు. గ్రంథము చదివినచో నావిషయము చదువరులకే బోధపడఁగలదు. ముందుముందీగ్రంథమునందలి తక్కినభాగములనుగూడఁ జదువరుల కందింపఁదలఁచినాఁడను.

బాలాంత్రపు నీలాచలము.

శ్రీరామచంద్ర.

కమలాకాంతుఁడు.

అనేకులు కమలాకాంతుని పిచ్చివాఁడని చెప్పుదురు. అతఁడు చేసెడుపనుల కర్థము లేదు. మాటలాడెడుమాటలకు తుదిమొదళ్లు లేవు. అతఁడు చదువుసంధ్యలు రానివాఁడు కాఁడు. ఇంగ్లీషు వచ్చును. సంస్కృతము బాగుగా వచ్చును. కాని సంస్కృతమువలన నేమిలాభము? డబ్బుసంపాదనకుఁ బనికిరానివిద్య యొకవిద్యయా? విద్యకు ముఖ్యమైనఫలమేమనఁగా:—దొరలయొద్దకుఁ బోవుచు వచ్చుచుండవలయును. సర్కారులో నుద్యోగ ముండవలయును. ఉద్యోగమైనపిమ్మట నధికారగౌరవములు లేకపోయినను, వ్యాఘ్రేశ్వరునివలె ముఖము చిట్లించుకొని కూర్చుండవలయును. అట్లు మొగము చిట్లించుకొని వయోవృద్ధులును, నధికలోకానుభవశాలులును, కష్టజీవులు నగుతాబేదారులను, బుద్ధిహీనులని (Stupids) తిట్టవలయును. ఎప్పుడు నింగ్లీషుతోనే మాటాడవలయును. దేశభాషలో మాటాడుమాటలు చెవినిఁ బడఁగూడదు. మాతృభాషలో మాటాడుట చాలగౌరవలోపము. కాలమునకుసరిగా

„ కాఫీ ” „ టీ ” „ కోకో ” మున్నగునవి త్రాగవలయును. ఇవి యిప్పటివిద్యకు లక్షణములు. మాతృకఁజూచి మక్కికి మక్కిమాత్రమే వ్రాయఁగలుగు నవివేకు లెంతమందియో పెద్దపెద్దయుద్యోగస్థులై యుండుటలేదా? ఆధునికభాషాభిమానముచేత దేశభాషను నీచముగాఁ జూచువా రెంతమంది యట్లుండుటలేదు? మాయభిప్రాయముచే నట్టివారే పండితులు. కమలాకాంతునివలెఁ గొన్ని సాహిత్యగ్రంథములను బఠించినవారుమాత్రము మాతాత్పర్యముచే శుద్ధమూర్ఖులు. వారు బి. ఎ. లు కారు. ఎం. ఎ. లంతకు బూర్వమే కారు.

కమలాకాంతుని కొకసారి సర్కారునౌకరీ యైనది. ఒకదొరగా రాతఁ డింగ్లీషుతో మాట్లాడుటం జూచి యాతనికి లేఖకోద్యోగము నిచ్చెను. కాని, యతఁ డాయుద్యోగమును చాలకాలము నిలుపుకొనలేకపోయెను. కచ్చేరికిఁబోయి కచ్చేరిపనిచేయుట లేదు. సర్కారుపుస్తకములనిండుగాఁ గవిత్వము వ్రాయుచుండెను. సర్కారుపత్రములపై షేక్స్పియరు మొదలగుకవులప్రసంగములు వ్రాయుచుండెను. బిల్సు, చెక్కులు మొదలగుబుక్కులలోఁ జిత్రములు వ్రాయుచుండెను. ఒకనాఁడు దొరగారు జీతములబిల్లును (Pay Bill) వ్రాయుమని సెలవిచ్చెను. కమలాకాంతుఁడు దానిపై నలుగురైదుగురు భిక్షుకులు వచ్చి దొరగారిని భిక్షమును వేఁడికొనినట్లును

దొరగారు వారికి కొంతద్రవ్యము నిచ్చినట్లును చిత్రమును వ్రాసి దానిచెంతను „ యథార్థమైనజీతములబిల్లు ” అని లిఖించెను. దొరగారీనూతననమూనా గల జీతములబిల్లును జూచి కమలాకాంతుని మర్యాదతో నింటికిఁ బొమ్మని యానతిచ్చిరి.

కమలాకాంతుఁడు సర్కారుపనిని జేయుట యంతటితోఁ దుదముట్టెను. ఆతనికి ధనముతో నవసరము లేదు. ఆతనికి పెండ్లి కాలేదు. ఎక్కడ నతనికి కొంచె మన్నము, కొంచెము నల్లమందు దొరకునో యక్కడనే యుండును. ఎక్కడ దొరకదో యక్కడనుండి లేచిపోవును. మాగృహమునఁగూడ నీతఁడు చాలదినము లుండెను. పాపము పిచ్చివాఁడని వానిని సరిగాఁ జూచుచుంటిమి. కాని, యాతని మేముకూడ నింటిలో నాపలేకపోయితిమి. వాఁడెక్కడను స్థిరముగా నుండెడువాఁడు కాఁడు. ఒకనాఁ డుదయముననే లేచి కాషాయవస్త్రములను గట్టికొని సన్యాసివలె నెక్కడకో లేచిపోయెను. ఎక్కడికిపోయెనో యెవరికిని దెలియదు. మేమతనిని మరలఁ జూడలేదు. వాఁడు మరల రాలేదు.

వానియొద్ద నొకకాగితములదస్త్ర ముండెను. దానిలో వ్రాయనికాగిత మొకటియును లేదు. ఒక్కొక్కసారి వానిలో కొన్నిటిని మాకుఁ జదివి వినిపించెడువాఁడు. వానిని విను నప్పుడెల్ల మాకు నిద్రగ్రమ్ముకొని వచ్చుచుండెడిది. ఆపత్రము

లనన్నిటి నొకమసిపాతయందు మూటఁగట్టుచుండెడివాఁడు. బయలుదేరి పోవుసమయమున నాదస్త్రమును మా చేతికిచ్చి "మీకుపహారముగా నిచ్చితిని." అని చెప్పి వెళ్ళిపోయెను.

అమూల్యమైన యారత్నాలమూటను దీసికొని మేమేమి చేయుదుము? "అగ్నిదేవున కుపహారముగా నర్పింతుమా?" యని మొదట యోచించితిమి. తుదకు లోకహితాసక్తి మాహృదయమున మొలకలెత్తి తలచూప మానవజన్మమెత్తి లోకహితమును నెఱపకున్నయట్టివానిజన్మము కేవలము వ్యర్థమగునని తెలిసికొని యామూటయందున్నపత్త్రములలో "అనిద్ర" యనురోగమున కత్యుత్కృష్టమైన యౌషధముండుటనుగూడ గ్రహించి దాని నట్లే పెద్దలయస్తికలవలె దాచిపెట్టితిమి. అనిద్రారోగగ్రస్తులు మాకుఁ దెలిపినచోఁ గమలాకాంతుఁడు వ్రాసికొని మూటలో నుంచిన యొకటిరెండు కాగితములను పంపెదము. వానిని పఠించినతోడనే వారికి రోగనివారణమై సుఖనిద్ర వచ్చును. అప్పుడు శీతోష్ణస్థితులతోఁ బనిలేదు ఎక్కడ నారోగము మరల తలచూపనేరదు. జనుల యారోగ్యస్థితి చెడినప్పుడే గాక యెప్పుడు కావలసిన నప్పుడే సుఖనిద్ర ప్రత్యక్షమగును. రాత్రి నిద్రవచ్చుట యందఱికిని స్వభావమే. కాలస్థితి వర్తమానమువలన ప్రకృతమున సమస్తజనులకు పగలు సరాసరిని పదిగంటలసేపు సుఖనిద్ర

పట్టుచున్నదని తెలియవచ్చినందున కమలాకాంతుని దస్త్రమును లోకులకుఁ బ్రకటింపవలసినయావశ్యక మున్నట్టు కనఁబడలేదు. "అనిద్ర" యనురోగము సాంక్రామికమై బొంబాయినగరమున వ్యాపించుచున్న మర్మస్థానమందలి గ్రంథియుక్తమైన జ్వరమువలె విస్తరించుచుండెనని మాకుఁ దెలియవచ్చినతోడనే యీయమూల్యసిద్ధౌషధవితరణము నాచరించుటకు సంసిద్ధులమై యుందుము.

అభినివేశానక్తుఁ డగుకమలాకాంతుని మేము చాల దినములవఱకుఁ జూడలేదు. చాల వెదకితిమి. ఆకస్మికముగా నొకదినమున నాతనిని ధర్మాధికారిస్థానమునఁ జూచితిమి. ఆతఁడక్కడ నొకచెట్టుక్రిందను వృక్షమూలమున వెన్ను నానుకొని కూర్చుండెను. కన్నులు మూసికొని తంబాకును దయారుచేయుచుండెను. మే మాతఁడు మఱేనేరమును జేసియుండఁడనియు, నెవరిదో నల్లమందుబరణిని నపహరించుకొని పోయియుండు ననియు నూహించుకొంటిమి. వాఁడు మఱియేపదార్థమును దొంగిలించువాఁడు కాఁడు. అది మాకు బాగుగాఁ దెలియును. ఆతనిచెంత నొకకర్కోటకుఁ డగునారక్షకభటుఁడు నిలువఁబడి యుండెను. మేము చాలసేపాతనిచెంత నిలువలేదు. వాఁడు తనకు జామీనుండుమని కోరునను భయముచే దూరముగా పోయి నిలిచి యక్కడ జరిగెడు సమాచారమును

గనిపెట్టుచుంటిమి.

కొంతసేపయినపిమ్మట పలితమై శుభ్రమై యానాభిలంబితమై యున్నబవిరిగడ్డముగల కోర్టుడలాయితొకఁడు కఱ్ఱుమనుకంఠస్వరముతోఁ బెద్దచూర్ణికవలె నున్నపేరు నంత నొక్కసారిగా నుచ్చరింపలేక పదపదముగాఁ బదచ్ఛేదముఁ జేసి “కమలా—కాంత—చక్ర—వర్తి” అని త్రికరణశుద్ధిగాఁ ద్రిరావర్తిగాఁ బిలిచెను. అట్లు కేకవేయుచున్నడలాయితుముఖమునందలి నరములు చేద్రాడులవలెఁ బొంగిపోయెను.

పిలిచినతోడనే యారక్షకభటుఁడు తనగడ్డమును భుజములకు నానుకొని కమలాకాంతుని దీసికొని కోర్టులోనికి పోయెను. మేమును వెనుకవెనుకనే పోయితిమి.

కోర్టులో ధర్మాధికారి (Magistrate) యథారీతిగా సింహాసనముపైఁ గూర్చుండి యుండెను. ఉద్యోగపదవియందు, గౌరవమునందును, డిప్యూటీమేజస్ట్రీటు (Deputy Magistrte) గానుండెను. కమలాకాంతుఁడు ముద్దాయికాఁడు — సాక్షి. వాదమేమొ పశుహరణమునుగూర్చి — ఫిర్యాది ప్రసన్న యనుగొల్లది.

కమలాకాంతుని సాక్షినిలిచెడుబోనులో నిలువఁబెట్టిరి. అప్పుడతఁడు కొంచెము మందహాసము చేసెను. ఆచెంతను నిలిచియున్న డలాయితు “జాగ్రత్త! నవ్వకుము!” అని

గర్జించెను.

కమలాకాంతుఁడు ముకుళితహస్తుఁడై “అన్నా! ఎవరిగడ్డిని మేసితి నని నన్నీబోనులో నుంచిరి?” అని యడిగెను.

చప్రాసికి దాని యర్థము గోచరింపలేదు. గడ్డమును సవరించుకొని “ఇక్కడ తమాషాలు పనికిరావు. ప్రమాణమును జేయుము. పలకపై వ్రాసినరీతిగాఁ జదువుము” అనియెను.

కమలాకాంతుఁడు “నీవే చెప్పుము” అనియెను.

అప్పుడు కోర్టుగుమాస్తా యొకఁడు ప్రమాణమును పలకపై వ్రాసినదానిని జదువఁ బ్రారంభించి “చెప్పుము నేను చెప్పినట్లే చెప్పుము” అనియెను.

సాక్షి— “నీవు చెప్పినట్లే” అనియెను.

అంతలో గుమాస్తా “నేను” అని చెప్పుము.

సాక్షి—నేను.

గుమాస్తా—సర్వశక్తుఁడైనపరమేశ్వరుని ప్రత్యక్షముగాఁ జూచి—

కమలాకాంత—(ఆశ్చర్యముతో)—ఏమని చెప్పవలయును?

గుమాస్తా—వినలేదా? పరమేశ్వరుని ప్రత్యక్షముగాఁ జూచి—

కమలా—పరమేశ్వరుని ప్రత్యక్షముగాఁ జూచియా? ఇదేమిసర్వనాశనము!

సాక్షి యేమొ చిక్కులు పెట్టుచున్నాఁడని గ్రహించి ధర్మాధికారి యాతనివంకఁ దిరిగి “ సర్వనాశనమేమి ? ” అనియెను.

కమలా—“ పరమేశ్వరుని ప్రత్యక్షముగాఁ జూచి ” యని చెప్పవలయునా ?

ధర్మాధి—బాధక మేమి ? ప్రమాణము చేయుట కదియే పద్ధతి (Form)

కమలా—మహాస్వాములు సువిచారకరులే యగుదురు. అయిన నేలినవారితో నేనొక్కమాటను విన్నవించుకొనుచున్నాఁడను. ఏమనఁగా—సాక్ష్యము నిచ్చునపు డేమయిన నొకటిరెండు సత్యముతప్పినచిన్నచిన్నమాట లప్రయత్నముగా నోటినుండి జారి వచ్చినను రావచ్చును. మనఃపూర్వకముగాఁ గాకపోయినను, చెప్పవలసినసంభవ ముండవచ్చును. కాని, ప్రమాణముచేయుటచేత నదికూడ నసత్యముగానే యెంచఁబడును. అంతన్యాయముగా సాక్ష్యము నిచ్చుట కింకను నిలువఁబడి ప్రారంభములోనే శుద్ధాసత్యమును పలుకుట కారంభించుట న్యాయమా ? కేవలము ధర్మావతారులైనమీరు యోచింపవలదా?

ధర్మా—దానిలో నసత్య మేమి యున్నది ?

కమలాకాంతుఁడు మనస్సులో, (అట్టిగొప్పసూక్ష్మ

బుద్ధి గలవారగుటచేతనే మీరీగొప్పగొప్పపదవుల నందుచున్నటుల తోఁచుచున్నదనుకొని) ప్రకాశముగా, ధర్మావతారా ! నాబుద్ధిచే పరమేశ్వరుఁడీకలియుగమున మనయీబాహ్యచక్షువులకు సాక్షాత్కరింపఁడని తోఁచుచున్నది. నానయనదోషము చేతనో మఱి యేదోషముచేతనో, కాని యింతవఱకు నేనెన్నఁడును పరమేశ్వరుని ప్రత్యక్షముగాఁ జూచియుండలేదు. మీ నిబంధనాసులోచనములను ముక్కునఁ దగిలించుకొని వానిగుండ పరమేశ్వరుని ప్రత్యక్షముగా మీరు చూచినటులే కనఁబడుచున్నది. అయినను, నేనాతని నీకచ్చేరీగదిలో నేమూలను ప్రత్యక్షముగాఁ జూడనప్పుడు “ పరమేశ్వరుని ప్రత్యక్షముగాఁ జూచి ” యని నేనెట్లు చెప్పఁగలను ? ” అనియెను.

అడ్వొకేటు కటకటంబడి చిడిముడిపాటుతోఁ ఫిర్యాదివంకఁ జూచెను. ఆతనికి ప్రతినిమిషమునందును రూపాయలు కరిగిపోవుచుండెను. అట్టి యమూల్యమయిన యాతనికాలమును దరిద్రుఁడైనసాక్షి నష్టపరుచుచుండెను. అందులకు అడ్వొకేటు సహింపలేక “ అయ్యా ! సాక్షిగారూ ! మీ బ్రహ్మసంబంధమయినప్రబంధములను బ్రహ్మసమాజమున నుపన్యసించుట మంచిది. ఇక్కడ రూలుప్రకారము నడచుకొనవలయును ” అని చెప్పెను.

కమలాకాంతుఁ డాతనివైపునకుఁ దిరిగి మందహాసముతో "మీరు ఫిర్యాదితరపు అడ్వొకేటులని తోఁచుచున్నది" అనియెను.

అడ్వొకేటు (నవ్వి)—ఎట్లు తెలిసెను ?

కమలా—పెద్దగొలుసు, మసకురంగుగలనల్లకోటు (కంచుకము) వీనిని జూచినతోడనే తెలిసినది. బ్రహ్మసంబంధమయిన ప్రబంధములు తమకొంత చెప్పలేదు. నేను తమకు కక్షిదారుడ నైనపుడు మీరు పరమేశ్వరుని బ్రత్యక్షముగాఁ జూచినవారే యని యొప్పుకొందును.

అడ్వొకేటు రోషోత్ఫుల్లలోచనుఁడై లేచినిలువఁబడి ధర్మాధికారినిఁజూచి (I ask the protection of court against the insults of this witness) "ఈసాక్షి చేయుచున్న యవమానము నుండి నన్ను కోర్టువా రుద్ధరింపవలె" నని బిగ్గరగాఁ జెప్పెను.

కోర్టు—(Oh Baboo. the witness is your own witness and you are all liberty to Send him away if you ike) అయ్యా ! ఆతఁడు నీసాక్షి. నీకిష్టమున్నయెడల నీవా సాక్షిని వదలికొను స్వాతంత్ర్యము నీకుకలదు."

కమలాకాంతునిసాక్ష్యమును వదలికొనినచో అడ్వొకేటు వ్యాజ్యము రుజువుకానేరదు. అందువలన నతఁడు మాటాడకూరకుండెను. అప్పుడు కమలాకాంతుఁడు మనస్సులో "ధర్మాధికారి స్వజాతివైరి" యని యనుకొనియెను.

ఈవ్యాపారమును జూచి ధర్మాధికారి, సాక్షికి (Oath) ప్రమాణము చేయుటకు (Objection) ఆక్షేపణ యున్నటులే తోఁచుచున్నది. "అతనినుండి (Simple affirmation) సామాన్యమైన నిజమును చెప్పెద నని ప్రమాణవచనమును దీసికొనుము" అని గుమాస్తా కాజ్ఞచేసెను. అప్పుడు గుమాస్తా కమలాకాంతునితో "సరే! దానిని విడిచిపెట్టుము. ఇట్లు ప్రతిజ్ఞావచనమును జెప్పుము" అనియెను.

కమలా—ఏవిషయమునుగూర్చి ప్రతిజ్ఞను చేయవలయునో దానిని మొదట తెలిసికొనుట మంచిదికాదా ?

గుమాస్తా ధర్మాధికారివైపునకుఁ జూచి "సాక్షిమిగుల నధికప్రసంగి" అనియెను.

అడ్వొకేటు—(very obstructive) "చలమొండి" అని కేకవేసి చెప్పెను.

కమలా—(అడ్వొకేటువంకఁదిరిగి)—వ్యాజ్యమునకుఁ గావలసినయంశమును వ్రాసికొనుటకుఁగటిపాదులచే పట్టికాగితముమీఁదనే సంతకముచేయించుకొనుట కోర్టువెలుపల జరుగుచుండుట నేనెఱుఁగుదును. కోర్టులోఁగూడ నట్లేనడుచునా ? అది యిక్కడ సాగదు. స్వామీ !

అడ్వొకేటు—ఎవరు నీచేతవట్టికాగితముపై వ్రాలుచే

యించుకొన్నాడు ?

కమలా — ఏవిషయమును గూర్చి ప్రతిజ్ఞావచనమును జెప్పవలయునో తెలిసికొనకయే ప్రతిజ్ఞ చేయుటయు, కాగిదముపై నేమియును వ్రాయకయే వ్రాలు చేయించుకొనుటయు నీరెండునునొకటే.

ధర్మాధికారి గుమాస్తాతో ,, మొదట నాతని ప్రతిజ్ఞను జెప్పనిమ్ము. పట్టి వాదముతోఁ బ్రయోజనము లేదని చెప్పుము'' అనియెను. కమలాకాంతునితో గుమాస్తా ,, నేను జెప్పినట్లు చెప్పుము. ,,ఏమనఁగా — నా చెప్పఁగల యంతయు సత్యమే. నేను దేనిని దాచికొనక చెప్పెదను. సత్యమునుదప్ప మఱేమియుఁ జెప్పను '' అని చెప్పుమనియెను.

కమలా — ఓహో! చాలబాగుగనున్నది.

గుమాస్తా — మఱేమి ?

కమలా — చెప్పుము; చెప్పెదను.

కమలాకాంతుఁడు నిరాక్షేపణముగా ప్రమాణమును జేసెను. పిమ్మట నాతని విచారించుటకు అడ్వొకేటు లేచి నిలువఁబడి కన్నులెఱ్ఱఁజేసికొని ,, మఱేమియుఁ బెంకితనము చేయవలదు. నేనడిగినదానికి యథార్థమైన జవాబును జెప్పవలయును. మిగిలినదేదియుఁ జెప్పవలదు '' అనియెను.

కమలా — మీరడిగినదానికి సమాధానమేదో అదియే

చెప్పవలయునా ? మఱేమియుఁ జెప్పఁగూడదా ?

అడ్వొ — కూడదు.

కమలాకాంతుఁడు ధర్మాధికారివైపునకుఁ దిరిగి ,, ధర్మావతారా! ఈయన్యాయమును దొలఁగింపవలయును: ఇప్పుడే నాయొద్ద ప్రమాణవచనమును దీసికొనుటలో దేనిని దాచుకొనఁగూడదని చెప్పించితిరి. గ్రామములో నీవేళ నొకనాటకమాడెదరనివిని యచ్చటికిఁ బోవలెనని యనుకొంటిని. ఆకోరిక యిచ్చటనే పూర్తియగునట్లున్నది. ఏమందురేని అడ్వొకేటు ,, నేను నాటకబాలునివలె వారెంత యడిగెదరో యంతే చెప్పవలెననియు వారడుగని దానిని చెప్పఁగూడ'' దనియు సెలవిచ్చిరి. వారు దేనినడుగునో దానిని నేను చెప్పక దాచుకొనవలసినట్లు తోఁచుచున్నది. అందువలన ప్రతిజ్ఞాభంగమొనరించి యపరాధినైతినని మీరు భావింపఁగూడదని విన్నవించుకొనుచున్నాఁడను.

కోర్టు — ఏదియావశ్యకమో యది వకీలడుగక పోయినను చెప్పవచ్చును.

కమలా — (సలాముచేసి) చిత్తము.

అడ్వొకేటు విచారణను ప్రారంభించి ,, నీపేరేమి ? '' అని యడిగెను.

కమలా — శ్రీకమలాకాంత చక్రవర్తి.

అడ్వో—మీతండ్రిపేరేమి ?

కమలా—సాక్షివాఙ్మూలమునందును నాందీశ్రాద్ధస్త్రయముఁ గావలయునా ? నాకది తెలియదు లెండు.

అడ్వొకేటు(సక్రోధముగ) ,, స్వామీ! ఇదియంతయు (Contempt of court) కోర్టుధిక్కారము " అని చెప్పెను. ధర్మాధికారి యాయడ్వొకేటుదుర్దశను జూచి యంతగాననంతుష్టినందక ,, నీసాక్షియే కాదా? " అనియెను.

అడ్వొకేటు మరల కమలాకాంతునివంకఁ దిరిగి,, నీదే జాతి ? " అనియెను.

కమలా—నాదేజాతియా ? మనుష్యుఁడను గానా ?

అడ్వొకేటు—నీవేజాతివాఁడవు ?

కమలా—హిందూజాతివాఁడను.

అడ్వో—ఆః ! ఏవర్ణము ?

కమలా—ఘోరతరమైనకృష్ణవర్ణము.

అడ్వొకేటు—పాడు ! పాడు ! ఇట్టిసాక్షిని బిలువవచ్చునా ? నీకు జాత మున్నదా ? (జాతికిహిందూస్థానమునందు జాతమనెదరు)

కమలా—ఎవరు చచ్చిపోయిరి? (సంస్కృతమున జాతమనిన పుట్టుక.)

ధర్మాధికారి వకీలుమాట సాగుటలేదని తెలిసికొని

సాక్షిని ,,హిందువులలో బ్రాహ్మణ, కాయస్థ, కైవర్తాది వివిధజాతు లుండుటయెఱుఁగవా? వీనిలో నీవేజాతివాఁడవు?" అని యడిగెను.

కమలా—ధర్మావతారా ! ఈవకీలుని దుష్టత్వమును జూచితిరా ? నాకంఠమున జందెముండుట చూచుచున్నాఁడు. నాపేరు చక్రవర్తియని చెప్పితిని. వీనివలన నేను బ్రాహ్మణుఁడ నని యితనికిఁ దెలియదని నాకెట్లు తెలియును ?

ధర్మా—బ్రాహ్మణజాతియని వ్రాసికొన్నాను.

అనంతరము అడ్వొకేటు—,,నీవయస్సెంత?" అనియెను

కోర్టునందొక పెద్దగడియారము కలదు. కమలాకాంతుఁడు దానివంకఁ జూచుచు లెక్కించి ,, నాకేబదియొకసంవత్సరము, రెండు నెలలు, పదుమూఁడుదినములు, నాలుగుగంటలు అయిదునిమిషములు వయసు కలదు " అనియెను.

అడ్వొకేటు—నీకేమిపుట్టినది? నిన్ను గంటలు నిమిషము లెవరడిగిరి ?

కమలా—ఏమయ్యా ! ఇప్పుడు దేనిని దాచుకొనకుండఁ జెప్పివేసెద నని ప్రమాణముచేయ లేదా ?

అడ్వొకేటు—నీయిష్టమువచ్చినటులే చెప్పుము. నేను చెప్పలేను. నావలన నేమియుఁ గాదు. నీనివాసమెక్కడ ?

కమలా—నాకు నివాసస్థానము లేదు.

అడ్వొ—అనఁగా నీగృహ మెక్కడ?

కమలా—గృహముమాట యటుండనిండు; నాకొక్క గుడిసెయైనను లేదు.

అడ్వొ—అట్లయినచో నీవెక్కడ నుందువు?

కమ—ఎక్కడనున్న నక్కడనే.

అడ్వొ—నిలుచుటకు నీడయైనను లేదా?

కమ—ఉన్నది. ఇదివఱకు—ఇప్పుడు లేదు.

అడ్వొ—ఇప్పుడెక్కడనుంటివి?

కమ—ఇప్పుడు కోర్టులో మీతోనే యుంటిని. మీరు చూచుట లేదా?

అడ్వొ—నిన్నటిదినమున నెక్కడ?

కమ—ఒక యంగడిలో.

ధర్మాధికారి—అధికముగా నడుగుటవలన ప్రయోజనము లేదు. అతనికి నివాసము లేదని వ్రాసికొన్నాను. విచారణ జరుగనిండు” అనియెను.

అడ్వొ—నీకేమాత్రము కసబు?

కమ—మరల నాకు కసబెంతయు? నేనేమి బోగమువాననా కసబుండుటకు?

అడ్వొ—అట్లయిన నీవు భోజన మెట్లు చేసెదవు?

కమ—అన్నములోఁ బప్పువేసి చారెడు నేయితో దానిఁ గలిపి కుడిచేతితో ముద్దముద్దగాఁ దీసికొని నోటిలో వేసికొని కన్నులు మిటకరించుకొనుచుఁ గడుపులోనికిఁ బోవులాగున మ్రింగుచుందును.

అడ్వొ—ఆయన్నమును, పప్పును, నేయియు దొరకు టెట్లు?

కమ—దైవమిచ్చిన దొరకును. లేనిచో లేదు.

అడ్వొ—ఏమయినను సంపాదించుచుంటివా?

కమ—ఒక కాసైనను సంపాదించుట లేదు.

అడ్వొ—అట్లయినచో దొంగతనము చేయుచుంటివా?

కమ—అలాగైనచో నింతకుముందే మిమ్ములనాశ్రయించి యుందును. మీకును దానిలోఁ గొంతభాగము చేరియుండును.

అడ్వొకేటు కోపముతో కోర్టువంకఁ దిరిగి ముఖముఁ ద్రిప్పికొనుచు “నాకీసాక్ష్యమువసరము లేదు. ఈతనిని నేను విచారణ చేయలేను” అనియెను.

అడ్వొకేటుచెంత నిలిచియున్నఫిర్యాదీ యగు ప్రసన్న అడ్వొకేటుగడ్డమును బట్టుకొని “అయ్యా! ఈసాక్షిని వదలిపెట్టఁగూడదు. ఆబ్రాహ్మణుఁడు యథార్థమును చెప్పఁదగినవాఁడు. ఆతఁడసత్యమును చెప్పఁడని నాకు బాగుగాఁ దెలియును. ఆతనిని విచారించుట మీకు చేతనైనది కాదు. అందు

వలన నిట్లు చెడిపోవుచున్నది. వ్యాజ్యమును పాడుచేయుచు న్నాఁడు. ఆబ్రాహ్మణునకు కనఁబేమి యున్నది. ఆతనికసబును వినుఁడు. ఆతఁడు వారివారియిండ్లలోఁ దిని తిరుగుచున్నాఁడు. అట్టివానిని „ నీసంపాదన మేమి '' అని యడిగితిరి. „ దాని కతఁ డేమి చెప్పఁగలఁడు? '' అనియెను.

అడ్వొకేటు కళావిహీనమైనతనముఖమును కోర్టువైపునకుఁ ద్రిప్పికొని „ ఈతనికి సంపాదన భిక్షయని వ్రాసికొనుఁడు '' అనియెను.

అదివిని కమలాకాంతుఁ డాగ్రహపరవశుఁడై „ ఏమి? కమలాకాంతచక్రవర్తి భిక్షోపజీవియా? నేను ప్రమాణముగాఁ జెప్పుచున్నాఁడను. నేనెన్నఁడు నెవరిని నొకకాసైనను యాచించియెఱుఁగను. అట్టివానిని నన్ను భిక్షోపజీవి యని వ్రాసికొనుట కేవలము దుర్మార్గము '' అనియెను.

ప్రసన్న యత్యాత్రతతో „ అదేమిస్వామీ! అప్పుడప్పుడు నల్లమందు నన్నడిగి తీసికొనిపోవుట లేదా? '' అనియెను.

కమ—చాలు! చాలు! దూరముగాఁబొమ్ము. గొల్లదానా! నల్లమందు కానఁగునా? నేనెన్నఁడు నెవరిచెంతనొకకాసైనను యాచింపలేదు.

ధర్మాధికారినవ్వి „ కమలాకాంతా! ఏమని వ్రాసికొనుమనెదవు? '' అని యడిగెను.

కమలాకాంతుఁ డతిశాంతముతో „ వ్రాసికొనుఁడు. బ్రాహ్మణభోజననిమంత్రణగ్రహణ మని వ్రాసికొనుఁడు '' అనియెను. అదివిని యందఱు నవ్విరి. ధర్మాధికారిగూడ నవ్వుచు నట్లే వ్రాసికొనెను.

అనంతర మడ్వొకేటుమహాశయులు వ్యాజ్యవ్యవహారమునుగూర్చి యడుగుట కారంభించెను.

అడ్వొ—నీవీఫిర్యాది నెఱుఁగుదువా?

కమలా—ఎఱుఁగను.

ఫిర్యాదిప్రసన్న „ అదేమి? స్వామీ! మొదటనుండి నాపాలుపెరుగు ద్రాగి యిప్పుడు నన్నెఱుఁగనని చెప్పుచుంటిరా? '' అనియఱచెను.

కమలా—నీపాలుపెరుగు నెఱుఁగనని చెప్పుట లేదు—నీపాలుపెరుగు బాగుగా నెఱుంగుదును. ఒకపావుశేరుపాలలో రెండుపావుశేరులనీరుకలిపిన వెంటనే యవి ప్రసన్నగొల్లదానిపాలగునని యెఱుగుదును. పెరుగులో నీరుండినచో నది ప్రసన్నపెరుగే యగును. నీపాలుపెరుగు నేనెఱుఁగనా? '' అనియెను.

ప్రసన్న ముక్కు—మొగము నాడించుకొనుచు „ నాపాలుపెరుగు తెలిసిఁపిమ్మట నన్నెఱుఁగనందురా? '' అనియెను.

కమలా—అమ్మా! స్త్రీలనెప్పుడెవరు బాగుగాఁ దెలిసికొనఁగలిగిరి? మఱియును గొల్లదానితలపై పెరుగుగంప యు

న్న యెడల నెవఁడు దానిని తెలిసికొనఁగలుగును ?

అనంతరము వకీలు మరల సవాలు వేయఁదొడఁగెను.

అడ్వొ—తెలిసినది. నీవు ఫిర్యాది నెఱుఁగుదువు. నీకు నామెకు నెట్టిసంబంధము ?

కమ—ఇదేమియు నన్యాయముకాదు. ఇట్టిగుణములు లేనిచో నడ్వొకేటగుట యెట్లు ?

అడ్వొ—నీవు నాగుణముల నేమిచూచితివి ?

కమ—బ్రాహ్మణునకును గొల్లదానికిని సంబంధములు కల్పించుచుఁ దిరుగుచున్నట్లు కనఁబడుచున్నది.

అడ్వొ—అట్టిసంబంధ మేమియు లేదా ? ఎవ్వ రెఱుఁగుదురు ? ఆమె పాలకపుత్త్రుఁడవో యేమో ?

కమ—ఆమె పాలకపుత్త్రుఁడను కాను గాని యామె పశువునకుఁ బాలకపుత్త్రుఁడనే యగుదును.

అడ్వొ—తెలిసినది. నీకును ఫిర్యాదికిని గలసంబంధమిదే—ఒకమాటతోఁ జెప్పఁగూడదా ? వ్యర్థముగా నిట్లు చిక్కులు పెట్టెదవేల ? ఇప్పుడడుగుచున్నాను. చెప్పుము. ఈ వ్యాజ్యములో నీవేమి యెఱుఁగుదువు ?

కమ—ఈవ్యాజ్యములో నాకు తెలిసినది చెప్పుచున్నాను. ప్రసన్న ఫిర్యాది—నేను సాక్షిని—ఈకొయ్యబొమ్మవలె నిలిచియున్నవాఁడు ఖైది. నీవు అడ్వొకేటువు.

అడ్వొ—అదికాదు. పశుహరణమునుగూర్చి యేమి యెఱుఁగుదువు ?

కమ—పశుహరణము నాతండ్రి, నాతాత, నాముత్తాత, యెవ్వరును నెఱుఁగరు. వారు నాకావిద్యను నేర్పినారా ? నాకు పాలు పెరుగు నావశ్యకములే యగును.

అడ్వొ—అః, అదికాదయ్యా ! పశువు నెత్తుకొనిపోవుచుండఁగాఁ జూచితివా ?

కమ—ఒకదినమునఁ జూచితిని. నసీరుబాబుని యావు నొకదొంగ—

అడ్వొ—ఇదేమి గందరగోళము ? అది కాదు. ఈఫిర్యాది గొల్లప్రసన్న పశువును చోరీచేయుచుండఁగాఁ జూచితివా ?

కమ—లేదు. ఆదొంగముండకొడుకునకు, నన్నుపిలిచి సాక్షిగానుంచుకొని చోరీచేయవలెనని బుద్ధిలేకపోయినది. అట్లు జరిగిన మాకార్యభారము సులభమైయుండును. నాకును తేలికగా నుండును.

అప్పుడు ఫిర్యాది ప్రసన్న వకీలునకిచ్చినడబ్బంతయు గంగపాలైపోయెనని తెలిసికొని యావ్యాజ్యమును తానే నడపించుకొనుట మంచిదనుకొని వకీలుచెవిలో „ఈబ్రాహ్మణున కదియంతయుఁ దెలియదు. దానికితఁడు సాక్షికాఁడు. అతఁ

డు పశువు నానవాలుచూపుటకే సాక్షి." అని చెప్పెను.

అడ్వొకేటుమహాశయున కప్పుడు ధైర్యము చిక్కినందున బిగ్గరగా గర్జించి లేచి నిలువఁబడి "నీవు పశువునెఱుఁగుదువా?" అని సవాలుచేసెను.

కమలాకాంతుఁడు కొంచెమునవ్వి "ఆహా! తెలియకుండునా? తెలియకపోయినచో మీతో నిట్టిప్రియాలాపము లాడఁగలుఁగుదునా?" అనియెను.

ధర్మాధికారి సాక్షి (Prolix) అనవసరముగా నధికప్రసంగము జేయువాఁడు) అని తెలిసికొని సాక్షినిజూచి "అదియటుండనిమ్ము!" అనిచెప్పి కోర్టుకెదురుగ కట్టఁబడియున్న ఫిర్యాది ప్రసన్నపశువును జూచుచు "నీవాపశువు నెఱుంగుదువా?" అని యడిగెను.

కమలాకాంతుఁడు చేతులు జోడించుకొని "ఏపశువు? ధర్మావతారా!" అనియెను

ధర్మా—ఏపశువేమి? ఎదురుగనున్న దొకటేపశువు. వేఱేదియు లేదు.

కమ—మీరు చూచెడిది యొకటేపశువు. నాయెదుట ననేకపశువు లున్నటుల కనఁబడుచున్నది.

ధర్మాధికారి యాగ్రహపరవశుఁడై "కనఁబడుటలేదా? ఆమైలురంగుకరియావు, ఆగోలుసుతోనున్నది?" అనియెను.

కమలాకాంతుఁడు పశువువైపునకుఁ దిరిగిచూడకయే గొలుసుచే నలంకృతుఁడై నల్లకోటుధరించియున్న అడ్వొకేటును జూచుచు "ఇదేమి? ఎత్తుకొనిపోఁబడినదా?" అనియెను.

ధర్మాధికారి కమలాకాంతుని మొండితనమునుజూచి సహింపఁజాలక "నీవు కోర్టువ్యాపారమునకు చాల నాటంకము కలుగఁజేయుచుంటివి. నీకు (Contempt of Court) క్రింద కోర్టుధిక్కారమునకై అయిదురూపాయలు జరిమానా విధించితిమి." అనియెను. కమలాకాంతుఁడు నేలముట్టి సలాముచేసి ముకుళితహస్తుఁడై "చాలమంచిది. ధర్మావతారా! జరిమానధనమును దెచ్చెడుభార మెవరిపై విధించితిరి?" అనియెను.

ధర్మా—ఎందులకు?

కమ—ఎట్లాధనమును దేవలయునో యదికూడ నాకాజ్ఞనొసంగవలెను.

ధర్మా—దానియవసరము మాకేల?

కమ—ఇహలోకమున నేమో జరిమానాధనమును సంపాదించుట నాకు సంభవము లేదు. ఇంక పరలోకమునకేగి తీసికొనిరావలెను.

ధర్మా—జరిమానా చెల్లింపకపోయిన మొదల బందిఖానాకుఁ బోవలసియుండును.

కమ—ఎన్నిదినములు, ధర్మావతారా?

ధర్మా—జరిమానా చెల్లింపకపోయినయెడల నొకనెల జయిలులో నుండవలయును.

కమ—రెండునెలలుండకూడదా?

ధర్మా—ఎక్కువకాలము జైలులోనుండుటకు నీకాశయేల?

కమ—ఇప్పుడు కష్టకాలము సంప్రాప్తమైనది. పూర్వమువలె నిప్పుడు బ్రాహ్మణభోజనములు దొరకుటలేదు. జయిలునందు రెండుమూడుమాసములు భోజనము దొరకునటుల యేలినవారుత్తరువుదయచేసినయెడల నీబ్రాహ్మణు నుద్ధరించినవారగుదురు.

ఇట్టిజనులకు జరిమానా లేక కైదువిధించుటవలన లాభమేముండును? ధర్మాధికారి నవ్వి "మంచిది. నీవింక చిక్కులుబెట్టక సరిగా వాఙ్మూలమును జెప్పుము. అట్లు చెప్పినయెడల జరిమానాను కొట్టివేయుదుము. ఇప్పుడు చెప్పుము. ఆపశువును నీవెఱుఁగుదువా?" అని యడిగెను.

ఇట్లడిగి ధర్మాధికారి యొకరక్షకభటునిబిలిచి "ఈతనిని ఫిర్యాదిపశువునొద్దకుఁ దీసికొనిపోయి దానినాతనికిఁ జూపించితీసికొనిరమ్ము" అని యాజ్ఞచేసెను. ఆప్రకారము రక్షకభటుఁడొకఁడాతనిని దీసికొనిపోయి పశువును జూపించి తీసికొ

నివచ్చెను. ఖిన్నుఁడై యున్న వకీలు "ఆపశువును నీవెఱుఁగుదువా?" అని సవాలుచేసెను.

కమ—కొమ్ములున్నపశువు. అట్లని చెప్పఁడు.

వకీలు—నీవే చెప్పుము.

కమలా—నేను చెప్పునది మైలరంగుకత్తిసరము — దానిని పోనిండు— నేనాకొమ్ములపశువు నెఱుఁగుదును. విలక్షణాలాపముండును.

వకీలు—అదియెవరిపశువు?

కమలా—నాది.

వకీలు—నీదా?

కమలా—ఔను. నాదే.

రామ! రామ! ఫిర్యాదిప్రసన్నముఖ మెఱ్ఱబడి కందగడ్డవలెనయ్యెను. వకీలుతనవ్యాజ్యము చెడిపోయినదని తెలిసికొనెను. ప్రసన్న గురగురలాడుచు లేచి "ఓదుర్మార్గుడా! ఆపశువు నీదా?" అని బిగ్గరగా నడిగెను.

కమలా—నాదికాకపోయినచో మఱియెవరిది? నేను దానిపాలను పెరుగును త్రాగితిని. దానివెన్నను గూడ దింటిని. అట్టిపశువు నాదికాకపోయినచో నీవు మేపినంతమాత్రమున నీదగునెట్లు?

వకీలున కిదిబోధపడకపోవుటచే నాతఁడు కోర్టువైపునకుఁ

దిరిగి "ధర్మాసనతారా ! (Witness hostile) సాక్షి తిరిగిపోయినాఁడు. అతనిని (Cross) పోటీనవాలు వేయుటకు (Permission) ఆజ్ఞ యియ్యవలయును." అనియెను.

కమలా—ఏమి! నన్ను క్రాసు (Cross) చేయుదురా?

వకీలు—చక్కఁగా చేసెదము.

కమలా—నాకమూలమునా ? సేతువునుగట్టియా?

వకీలు—అదేమి మరల ?

కమలా—అయ్యా ! కమలాకాంత—సాగరమును దాటుటకు మీరింక నట్టిమహానుభావుఁడగు నాంజనేయులు కాలేరు.

ఇట్లుచెప్పి కమలాకాంతచక్రవర్తి కోపముతో సాక్షి బోనునుండి యీవలకువచ్చెను—అపుడాతనిని జవానుపట్టుకొని బోనులోనికి త్రోసివైచెను—అంతట కమలాకాంతుఁడు తత్తరపాటుతోఁ బడిలేచి నిశ్చేష్టితుఁడై నిలువఁబడి "చేయుము బాబు ! క్రాసు (Cross—దాటుట) చేయుము. నేనగాధమైన సముద్రమువలెఁ బడియున్నాను. ఇష్టమున్నచో నొక్కమూటుగా దాటివేయుము—"అపామివాధారమను త్తరంగం." ఓహో భావా ! అడ్వొకేటు మహాశయా ! ఈప్రశాంతమైన మహాసముద్రమునందు మహోత్తరమైనతరంగములు లేవు. నీవు స్వచ్ఛందముగా దాటి వెడలవచ్చును." అనియెను.

వకీలపుడు కోర్టువైపునకుఁ దిరిగి "ధర్మాసనతారా ! ఈతఁడు పిచ్చివానివలెఁ గనఁబడుచున్నాఁడు. ఈతనిని "క్రాసు" చేయుటవలనఁ బ్రయోజనములేదు. పిచ్చివాఁడని యీతనిని విచారణచేయుట మానవలసియున్నది. ఇతనిని విడిచివేయవలెను "అనిచెప్పుకొనెను.

ధర్మాధికారియు కమలాకాంతునిచేతులలోనుండి తప్పించుకొని యీవలఁ బడితినని యనుకొని యాతనికిపోవుటకు సెలవీయఁగా నాసమయమున ఫిర్యాదిప్రసన్న కోర్టువారితోఁ జేతులు ముడిచికొని "ఏలినవారిసెలవైనచో నేనే యాతని నొకటిరెండుప్రశ్నలడిగికొనియెదను" పిమ్మటనాతనికి పోవుటకు సెలవిచ్చినసీయవచ్చును" అని విన్నవించుకొనియెను.

ధర్మాధికారి కుతూహలముతో నాలుగుప్రశ్నలడుగుటకు సెలవిచ్చెను.

ప్రసన్న కమలాకాంతునిగూర్చి "అయ్యా! నల్లమందు వేళయైనదికాదా ? " అనియెను.

కమలా—దానికి సమయాసమయములేదు ? మూర్ఖురాలా ! "అజరామరవత్ప్రాజ్ఞఃవిద్యాంనేశాంచచింతయేత్" (నేశాం అనగా నిషా.)

ప్రసన్న—నీ "అం—శాం" కట్టిపెట్టుము. ఇపుడు నల్లమందునకు వేళయైనదా ?

కమలా—ఇమ్మా.

ప్రసన్న—మొదట నాప్రశ్నకు జవాబు చెప్పుము. తరువాత నల్లమందు నిచ్చెదను.

కమలా—అట్లయిన మొదల శీఘ్రముగా నడుగుము—శీఘ్రముగా జవాబు చెప్పెదను.

ప్రసన్న—వినుము—పశు వెవరిది?

కమలా—పశువు ముగ్గురకు చెందియున్నది. ప్రథమవయస్సునందది గురుమహాశయులది. మధ్యవయస్సునందది స్త్రీలది. అంత్యకాలమున నది యుత్తరాధికారులది. త్రాడు తెగిన పిమ్మట నెవరిదినికాదు.

ప్రసన్న—ఆనల్లరంగు కత్తియూ వెవరిది?

కమలా—దానిపాల నెవడు త్రాగుచుండెనో వానిది.

ప్రసన్న—ఆగోవు నాదికాదా?

కమ—ఓమూర్ఖురాలా! నీవెన్నడు దానిపాలొకచుక్కయైనను త్రాగియెఱుగవు. పాలన్నియు జల్లగా నమ్ముకొంటివి. పాలను విక్రయించినపుడు గోవు నీదెట్లగును? ఆగోవు నీదేయైనచో బంగాళాబ్యాంకిలోని ద్రవ్యమంతయు నాదే యైయుండవలెను. ఇచ్చివేయుము. ఆగోవును చోరునకిచ్చివేయుము. పాపము, పాలనుత్రాగి బ్రదుకనిమ్ము.

అధర్మాధికారి వారియుభయ వివాదమును జూచి, కోర్టు

కేవలము చేపలబజారువలె నున్నదని గ్రహించి యిరువురను నివారించి తానే విచారణము చేయ ప్రారంభించెను.

ధర్మా—ప్రసన్నయీయావుపాలను విక్రయించుచుండెనా?

కమ—ఔను ధర్మావతారా!

ధర్మా—ఆగోవు దానియింటిలోనే యుండునా?

కమ—అక్కడనే యుండును. ఒక్కొక్కప్పుడు నేనుకూడ నచ్చటనే యుందును.

ధర్మా—ఆమె దానికి మేతపెట్టుచుండునా?

కమ—దానికిని నాకునుగూడ బెట్టుచుండును.

అప్పుడు ఫిర్యాదివకీలు “నేను చేయవలసినపని ముగిసినది—ఇంతకంటె నెచ్చుగా నాతనిని విచారింపను” అనిచెప్పి కూర్చుండెను. పిమ్మట ఖైదీవైపువకీలు లేచెను. కమలాకాంతు డాతనిజూచి “మీరెవరయ్యా?” అని యడిగెను.

ముద్దాయివైపునవకీలు “నేనుముద్దాయిపక్షమున నిన్ను “క్రాసు” (Cross) చేసెదను.

కమ—ఒకడువచ్చి “క్రాసు” చేసిపోయెను. మరల మీరు కుమారబహద్దరువారు వచ్చిరా?

వకీలు—కుమారబహాదూరెవరు?

కమ—రాజపుత్రుడని తెలియదా? త్రేతాయుగమున “క్రాసు” చేసినవాతడు హనుమంతుడు. పిమ్మట

"క్రాసు" చేసినయాతఁడుకుమారబహదూరు. (అంగదుఁడు)

వకీలు—అది యట్లుండనిమ్ము. నీవు గోవు నెఱుఁగుదునని చెప్పితివి. నీకెట్లు తెలియును?

కమ—కొమ్ములమూలమునను, మసకురంగువలనను.

వకీలు కోపోద్రేకమున రేఁగి కన్నులనెఱ్ఱఁజేసికొని రభసముతో మేజాపైఁ గ్రుద్దుచు గర్జించి "నీయాట కట్టిపెట్టుము. నీవాగోవునెట్లెఱుఁగుదువు? చెప్పుము" అనియెను.

కమ—దాని "అంబా!" స్వరమువలన. వకీలు హతాశుఁడై లాభములేదని (Hopeless) అని చెప్పివేసి కూర్చుండెను. మరల "క్రాసు" చేయలేదు. కమలాకాంతుఁడు వినీతభావమున "బగ్గమును ద్రెంపివారవై చితిరేమి?" అని యడిగెను.

వకీలు మఱేమియు నడుగకయే కూర్చుండుటను జూచి ధర్మాధికారి కమలాకాంతున కావలకుఁబోవుటకు సెలవిచ్చెను. కమలాకాంతుఁ డూర్ధ్వశ్వాసముతో నందుండియావలఁబడి యొకచెట్టుక్రిందనుగూర్చుండి "హుక్కా"ను బిల్చుచుఁ గూర్చుండె. జను లాతనిచుట్టును గుంపుగాఁ జేరిరి. ప్రసన్నకూడ నచ్చట నేయుండెను. కమలాకాంతుఁడామెనుజూచి తిట్టి నీపశువు గంగడోలుమైనాన. నీకల్లుకుక్కపైనొట్టు. నీచేతికత్తితోడు. నీముక్కఱపైనొట్టు. ఇన్నియొట్టులుపెట్టి చెప్పుచున్నాఁడను. నీవీపశువు నాదొంగకిచ్చివేయుము. నీయొద్దనుంచుకొనవలదు."

అక్కడనున్నవాఁడొకఁడు "చక్రవర్తి మహాశయా! దొంగకాపశువు నెందులకు విడిచిపెట్టవలయును?" అనియడిగెను.

కమలా—పూర్వకాలమునం దొకబ్రాహ్మణుఁడు శ్వేతజిన్మహారాజుతో "గోపాలకునకును, అనఁగా గోయజమానునకును, తస్కరునకును గోవువిషయమున వివాదమువచ్చిన యెడల గోవుపాలి నెవ్వరు త్రాగుచున్నారో వారే దానిస్వత్వాధికారులని తీరుమానము చేయవలయును. ఇతరులు దానిపై నాశచూపుట విడంబనామాత్రము తప్పు చేసియును గాదు" అని చెప్పియున్నాఁడు. ఇది భీష్మదేవుని హిందూలాలో (Hiudulaw) నాచరింపఁదగినదని చెప్పియున్నది. ఆహిందూలాననుసరించియే యూరోపుదేశపుటిప్పటి యింటర్నేషనల్ లా (International law) ఏర్పడియున్నది. మీరు సభ్యులై యున్నతపదవికి రావలయునని నిష్టముగలవారై యున్నచో స్వత్వమునపహరించుకొని తినవలయును. గోశబ్దమునకు ధేనువని యర్థమగుచున్నది. ధేనుశబ్దమునకు పశువు — పృథివి — యను రెండర్థములున్నవి. పృథివి తస్కరభోగ్యమైనది. సకందాపహాన మొదలుకొని రణజిత్సింహునివఱకు నెల్లరు తస్కరులై పృథ్వి ననుభోగించుటయే యిందులకు విస్పష్టమైన సాక్ష్యముగానున్నది. (Right of Conquest) జేతృనిస్వత్వ మొక హాస్యముగాఁ బరిగణింపఁబడునప్పుడు (Right of Theeft) చౌర్యస్వత్వ

మూకూడనొకహక్కుగా నేలపరిగణింపఁబడకూడదు? ఆకారణమున, ఓ పసన్నా! ఓ గోపకన్యా! నీవీ శాసనము ననుసరించి కార్యమును జేయుము. ఐతిహాసిక రాజనీతి ననువర్తింపుము. దొంగకీ పశువునిచ్చివేయుము.

ఇట్లు చెప్పి కమలాకాంతుఁడక్కడనుండి వెడలిపోయెను. ఆతఁడెవ్వరికిని గనఁబడకుండ నెక్కడనో దాఁగికొనియెను.

ఇంతలోఁ గోర్టులోని విచారణము మరలఁ బ్రారంభమయ్యెను. ఫిర్యాదిపక్షమున సాక్షులెవ్వరు నిఁక లేరు. అపరాధిపక్షమున విచారణము కాఁబడుట కాతఁడెట్టి సాక్ష్యమును గోరలేదు. జడ్జి ఫిర్యాదీలాయరుతో "మీరాఫిర్యాదును గూర్చి చెప్పుకొనవలసినదంతయుఁ జెప్పుకొనుఁడు" అని చెప్పెను. అప్పుడడ్వొకేటు లేచినిలువఁబడి ఫిర్యాదుసంగతులను సంగ్రహముగాఁ జెప్పి కమలాకాంతుని సాక్ష్యమువలనఁ బశువు ఫిర్యాదికే చేరినదని స్పష్టపడుచున్నది." అని చెప్పికూర్చుండెను.

అపరాధిపక్షమునఁగల యడ్వొకేటు లేచి నిలువఁబడి చిఱునగవుతో నిట్లు చెప్పఁదొడఁగెను.

ధర్మావతారా! ఈయెదురుకక్షివకీలు ఫిర్యాదులో నియొకటిరెండుముఖ్యవిషయములను కోర్టువారి యవధానమునకుఁ దీసికొనిరాకుండ విడిచిపెట్టినాఁడు. ధర్మావతారా! కమలాకాంతుఁడు మతిమాలినవాఁడు. నల్లమందుతినువాఁడు. ఫిర్యాదివాడుకగా నాతనికిఁ బాలనిచ్చుచున్నది.

జడ్జి—ఆమాట సాక్షియే యొప్పుకొన్నాఁడు.

వారికినివారికిని విశేషసంబంధముండుటయే కాక కమలాకాంతుఁడు, ఓధర్మావతారా! పిచ్చివాఁడు! ఆతఁడు. పశువెవ్వరికిని జేరినదికాదనియు, గొలుసుతోనున్న మైలకొరమనకరంగుతోనున్న పశువులనేకములున్నవనియు, చెప్పి విభ్రాంతుఁడై కోర్టులోనున్న యడ్వొకేటును జూచుచు నాశ్చర్యముతో "ఇదేమి? దొంగిలింపఁబడినదా?" అని ప్రశ్నించియున్నాఁడు.

జడ్జి—(నవ్వి) కోర్టునందునిలుచున్నయడ్వొకేటుగారినే దొంగిలించిరా యని మాటాడలించుస్వభావముతో వ్యంగ్యముగాఁ జెప్పినమాట.

అడ్వొ—అంతటిభావగర్భితముగా మాటాడుటకా సాక్షి యాపాటిబుద్ధిమంతునివలెఁ గనఁబడ లేదు.

జడ్జి—(మరల నవ్వి) మీవంటి పండితమ్మన్యుఁడు గాఁడు.

అడ్వొ—అందులకు సందేహము లేదు.

(అడ్వొకేటునకు "పండితమ్మన్య" అను వాక్యమున కర్థాంతరము బోధపడ లేదు.

జడ్జి—ముసిముసినగవుతో అట్లే—ముందునకు సాగనిండు.

అడ్వొకేటు మరలఁ జెప్పఁదొడఁగెను. "ఇదేమి దొంగిలింపఁబడినదా ?" అని యడ్వొకేటుముఖమును జూచుచు నాశ్చర్యముతోఁ బ్రశ్నించెను. పశువు నిజముగా దొంగిలింపఁబడియున్నచో నడ్వొకేటును జూచుచు నట్లుప్రశ్నించునా ?

జడ్జి—(తనలో) మాటలాడుచున్నచోరీయాస్తికిని మాటాడనిచోరీయాస్తికిని విశేషభేదమున్నట్లు కనఁబడదు. (ప్రకాశముగా) ఆతనికిఁ బరస్పరభేదమగపడలేదు.

అడ్వొ—అవును—ధర్మావతారా ! మూర్ఖుఁడు; పరస్పరప్రభేదమాతనికిఁ దోఁపలేదు. ఆతఁడు మొదటఁ జూచినది కొమ్ములులేనిపశువై యుండవలయును

జడ్జి—(Exatly. I see so many of them in Court as sworn to by the witness,) నిజము. సాక్షిప్రమాణముమీఁద చెప్పినట్లేకోర్టులందట్టివనేకములున్నట్లు నేనును జూచుచున్నాఁడను.

అడ్వొ—అట్లేకానియెడల, నాతఁడు కొమ్ములతోనున్న యాపశువును వెంటనే గుర్తించియుండును.

జడ్జి—(But you were in the way) కాని, మీరడ్డముగానున్నారు.

అడ్వొ—అందువలన ఘనతవహించిన యోధర్మావతారా ! కొమ్ములులేనిపశువులను ఫిర్యాదియొద్దనున్న వానిని నాతఁడు మొదట జూచియుండవచ్చును.

జడ్జి—(But only one Advocate appeared for the Complajnant ? Did more than one appear for her ?) ఫిర్యాదిపక్షమున నొక్కయడ్వొకేటే యున్నట్లు కనఁబడుచున్నది. ఇంకనెవ్వరైననున్నారా ?

ఫిర్యాదిపక్షమునఁగలయడ్వొకేటు — మేముమువ్వరము (చూపుచు) ఫిర్యాదియొద్దనుండి వకాలుతునామాను పొందియున్నాము.

జడ్జి—(కైదియడ్వొకేటుతో Then you are right) అట్లయినచో మీరు చెప్పినది తప్పుకాదు. మీవాదముపూర్తియైనదా ?

కైదియడ్వొకేటు—మఱియొకయంశము ఘనతవహించిన తమయవధానమునకుఁ దేవలసియున్నది—ధర్మావతారా! అదివిశేషావధానముతో వినవలయును. కైదీమీఁదపీనలుకోడ్డు 379 సెక్షనుప్రకారము నేరము మోపవలయునని ఫిర్యాదియడ్వొకేటువారి ప్రయత్నమైయున్నది. వారు 379 సెక్షను క్రింద వ్రాసినయుదాహరణమును జూడలేదని తోఁచుచున్నది. ఆయుదాహరణమువలననే కైది దొంగకాఁడనియు తప్పుచేసినవాఁడు కాఁడనియు స్పష్టపడుచున్నది—ఆజ్ఞయైనచో నాయుదాహరణమును జదివెదను.

(జడ్జి పుస్తకమును దీసికొని చూచుచుండెను)

అడ్వొకేటు తనపుస్తకమును విప్పి దయయుంచి వినవలయునని చెప్పి నిదానముగా ప్రతిపదము నొత్తి యవధారణ

ముతోఁ జదువఁదొడఁగెను.

"ఎ యనువాఁడు బి, యనువాని పదార్థమును నాతని యనుమతి లేకుండఁ దీసికొనిపోయినచో, ఎ యనువాఁడు దొంగతనము చేసినవాఁ డగుచున్నాఁడు"

జడ్జి—అవును. అదియొక యుదాహరణము. అందువలన ముద్దాయి కేమిలాభ మున్నది?

అడ్వొ—హెచ్చులాభ మున్నది. ధర్మావతారా! ప్రకృతపుఫిర్యాది పేరు ప్రసన్న. ఆమెకు బి యను పేరు లేదు. ఆమెయు నా పేరును చెప్పుకొనలేదు. ఖైదియు ఎ యను పేరుగల వాఁడని ఫిర్యాది కాని యామెపక్షపుసాక్షిగాని చెప్పుట లేదు. ఇట్లుండగా ఖైదీమీఁదఫిర్యాదు చేయుట కాప్రసన్న కధికారము లేదు. కోడ్డుప్రకారము 379 సెక్షనునకు లోఁబడిన తప్పిదమును చేసినవాఁడు ఎ యనువాఁడై యుండవలయును. ఖైది ఎ యనువాఁడు కాఁడు. ఫిర్యాదియు నామెయడ్వొకేటుగారి సలహాచే నిరపరాధియైయున్న యీఖైదీమీఁద నసత్యపుఫిర్యాదును జేసియున్నది. సాక్షియు ప్రమాణముమీఁద నసత్యపుసాక్ష్యమును జెప్పియున్నాఁడు.

జడ్జి—సాక్షి చెప్పినది సత్యమైనదని తోఁచుచున్నది. ఫిర్యాదు ముందువారమునకు నిలుపఁబడినది

END OF
TITLE